## శ్రీమంతాలు.. పిల్లలకు అక్షరాభ్యాసం కార్యక్రమంలో పాల్గొన్న మల్లారం సర్పంచ్ కటిక కిరణ్ కుమార్



ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్/జనవరి 7 తల్లాడ (అక్షరం న్యూస్)

తల్లాడ మండల పరిధిలోని మల్లవరం గ్రామ సర్పంచ్ కటిక కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో ఆరోగ్యలక్ష్మి కమిటీ మీటింగ్ బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్కిల్ సూపర్వైజర్ కె. సత్యవతి ఏసి డిపి ఓ నవ్య శ్రీ వారు మాట్లాడుతూ.. కమిటీ బాధ్యతలు గర్భిణీలు తీసుకోవాల్సిన పోషకహారం గురించి, పరిశుభ్రత ఆకుకూరల ప్రాముఖ్యత గురించి వివరించారు. గర్భిణీ స్త్రీలకు శ్రీమంతాలు. చిన్నారులకు అక్షరాభ్యాసం కార్యక్రమాలు నిర్వహించారు. సందర్భంగా సర్పంచ్ కిరణ్ మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలకు మంచి పోషక ఆహారము తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తల్లులు, గ్రామ పెద్దలు, అంగన్వాడీ టీచర్స్, కమిటీ నెంబర్లు, కే నందిని, టి సుభాషిని, ఎం కళ్యాణి, కే సత్యవతి, టీ నాగేంద్రమ్మ, తదితరులు పాల్గొన్నారు. అనంతరం అంగన్వాడి కేంద్రముకు రేగళ్ల శ్రీను కుర్చీలను వితరణ అందించారు.

## మహిళల కోసం జెమిమా రోడ్రిగ్స్ సరికొత్త అవతారం



మహిళా క్రికెటర్ జెమిమా రోడ్రిగ్స్ మైదానంలో ఎంత చురుగ్గా ఉంటారో అందరికీ తెలిసిందే. ఇప్పుడు ఆమె అదే ఉత్సాహంతో మహిళల సాధికారత, భద్రత దిశగా ఒక కీలక అడుగు వేశారు. మహిళల అవసరాలకు అనుగుణంగా ప్రత్యేకంగా హెల్మెట్‌లను రూపొందించే ట్వారా కంపెనీతో జెమిమా దీర్ఘకాలిక ఒప్పందం కుదుర్చుకున్నారు. ఈ ఒప్పందంలో భాగంగా ఆమె కంపెనీలో ఈక్విటీ భాగస్వామిగా వ్యవహరిస్తారు. మహిళలు రోడ్డుపై ప్రయాణించేటప్పుడు బాధ్యతాయుతంగా ఉండాలని, తమ రక్షణను తామే చూసుకోవాలనే స్పృహ కల్పించడంలో జెమిమా క్రియాశీలక పాత్ర పోషించనున్నారు. ఈ భాగస్వామ్యం గురించి జెమిమా రోడ్రిగ్స్ స్పందిస్తూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. "క్రీడలు మనకు క్రమశిక్షణ, నిలకడ, నమ్మకాన్ని నేర్పుతాయి. సామాన్య మహిళలకు వారి దైనందిన జీవితం కూడా ఇవే విషయాలను నేర్పుతుంది. మహిళలకు మెరుగైన రవాణా సౌకర్యాలు ఉంటే వారి ఆత్మవిశ్వాసం పెరుగుతుంది. అలాగే సరైన భద్రత ఉంటే వారికి మరింత ధైర్యం వస్తుంది. ట్వారా కంపెనీ ఈ రెండు అంశాలపై దృష్టి సారించింది. అందుకే ఈ భాగస్వామ్యం నాకు వ్యక్తిగతంగా చాలా సంతోషాన్ని ఇస్తోంది" అని ఆమె తెలిపారు. భవిష్యత్తులో మహిళా రైడర్ల అవసరాలను దృష్టిలో ఉంచుకుని కొత్త డిజైన్లను తీసుకురావడంలో జెమిమా తన సలహాలను కూడా అందించనున్నారు. ట్వారా వ్యవస్థాపకురాలు అల్పనా పరీదా మాట్లాడుతూ.. జెమిమా వంటి స్ఫూర్తిదాయకమైన క్రీడాకారిణి తమ కంపెనీలో చేరడం తమకు గర్వకారణమని పేర్కొన్నారు. జెమిమాలో ఉన్న క్రమశిక్షణ, ఉత్సాహం, లక్ష్యం పట్ల ఉన్న స్పష్టత.. తమ కంపెనీ ఆలోచనలతో సరిగ్గా సరిపోతాయని ఆమె అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం ఈ కంపెనీ హెల్మెట్‌లు ఆన్‌లైన్ ద్వారా దేశవ్యాప్తంగా 600కు పైగా నగరాల్లో అందుబాటులో ఉన్నాయి. అయితే 2026 నాటికి ఆఫ్‌లైన్ రిటైల్ మార్కెట్‌లోకి ప్రవేశించి, ప్రతి నగరంలోని స్టోర్లలో తమ ఉత్పత్తులను అందుబాటులోకి తేవాలని కంపెనీ ప్లాన్ చేస్తోంది.

## వైభవ్ సూర్యవంశీ ఊచకోత..

టీమిండియా టీనేజ్ సెన్సేషన్ వైభవ్ సూర్యవంశీ మరోసారి దుమ్మురేపాడు. అండర్ 19 ప్రపంచకప్‌కు సన్నాహకంగా సౌతాఫ్రికాతో జరుగుతున్న యూత్ వన్డే సిరీస్ మూడో మూడో మ్యాచ్‌లో 14 ఏళ్ల వైభవ్ సూర్యవంశీ సెంచరీతో చెలరేగాడు. తనదైన విధ్వంసకర బ్యాటింగ్‌తో 63 బంతుల్లోనే శతకం సాధించాడు. 74 బంతుల్లో 9 ఫోర్లు, 10 సిక్స్‌లతో 127 పరుగులు చేశాడు.అతనికి తోడుగా ఆరోన్ జార్జ్(106 బంతుల్లో 16 ఫోర్లతో 118) సెంచరీతో చెలరేగడంతో ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన భారత్ అండర్ 19 జట్టు నిర్ణీత 50 ఓవర్లలో 7 వికెట్లకు 393 పరుగులు చేసింది. సౌతాఫ్రికా బౌలర్లలో ఎంటాండో సోని(3/61) మూడు వికెట్లు తీయగా.. జాసన్ రోల్స్(2/59) రెండు వికెట్లు పడగొట్టాడు.ఈ మ్యాచ్‌లో టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన భారత్ అండర్ 19 జట్టుకు ఓపెనర్లు ఆరోన్ జార్జ్, వైభవ్ సూర్యవంశీ అదిరిపోయే ఆరంభాన్ని అందించారు. ఆకాశమే హద్దుగా చెలరేగిన వైభవ్ 63 బంతుల్లోనే సెంచరీ మార్క్ అందుకున్నాడు. 171.62 స్ట్రైక్‌రేట్‌తో 10 సిక్స్‌లు, 9 ఫోర్లతో వీరవిహారం చేశాడు. భారీ షాట్ ఆడే క్రమంలో అతను క్యాచ్ ఔటవ్వడంతో తొలి వికెట్‌కు నమోదైన 227 పరుగుల భారీ భాగస్వామ్యానికి తెరపడింది.

# ప్రజా సంక్షమమే ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యం





- రాష్ట్ర మంత్రి గడ్డం వివేకానంద.
- మందమర్రిలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన.
- మహిళా సంఘాలకు పెట్రోల్ బంక్ మంజూరు.
- 40 కోట్లతో ఇంటింటికీ తాగునీటి సౌకర్యం.
- కాకా వెంకటస్వామి మెమోరియల్ క్రికెట్ టోర్నీ ప్రారంభం.

మంచిర్యాల జిల్లా / ?మందమర్రి/ జనవరి 7/ అక్షరం న్యూస్ –

ప్రజల అవసరాలను గుర్తించి, మౌలిక వసతుల కల్పనతో జిల్లాను సర్వతోముఖాభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, గనులు మరియు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు. బుధవారం మందమర్రి పట్టణంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్‌తో కలిసి ఆయన పలు అభివృద్ధి పనులను ప్రారంభించి, శంకుస్థాపనలు చేశారు.

### రవాణా సౌకర్యాల మెరుగుదల

?మందమర్రి పట్టణంలో ఆర్టీసీ బస్సుల నూతన కార్యచరణను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా బస్టాండ్ ప్రాంతంలో అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. మందమర్రి మరియు చెన్నూర్ నియోజకవర్గం నుండి హైదరాబాద్‌కు నేరుగా బస్సు సౌకర్యం కల్పిస్తామని, అన్ని గ్రామాలను అనుసంధానం చేస్తూ అదనపు బస్సులను అందుబాటులోకి తెస్తామని హామీ ఇచ్చారు. ముఖ్యంగా విద్యార్థుల చదువులకు ఆటంకం కలగకుండా పాఠశాల సమయానికి బస్సులు నడపాలని అధికారులను ఆదేశించారు.

### మహిళా సాధికారత - ఆర్థికాభివృద్ధి

?మహిళల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఇందులో భాగంగా ఇందిరా మహిళా శక్తి పథకం కింద స్వయం సహాయక సంఘాలకు పెట్రోల్ బంక్ మంజూరు చేశామని మంత్రి వెల్లడించారు. వచ్చే 2, 3 నెలల్లో ఇది అందుబాటులోకి వస్తుందని, అలాగే మహిళలకు రాష్ట్రవ్యాప్తంగా ఉచిత రవాణా సౌకర్యం కల్పిస్తున్నామని గుర్తుచేశారు. దాదాపు 20 వేల కోట్ల రూపాయల బ్యాంకు లింకేజీ, వడ్డీ లేని రుణాలతో మహిళలను పారిశ్రామికవేత్తలుగా మారుస్తామన్నారు.

### మౌలిక వసతులకై రూ. కోట్లాది నిధులు

?క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలో అమృత్ పథకం కింద రూ. 40 కోట్లతో ఇంటింటికీ తాగునీరు అందించే పనులు జరుగుతున్నాయని, వీటిని 4 నెలల్లో పూర్తి చేస్తామని మంత్రి తెలిపారు. అలాగే పట్టణంలో లైటింగ్ వ్యవస్థ పర్యవేక్షణ కోసం రూ. 40 లక్షలతో నూతన టవర్ వ్యాగన్ వాహనాన్ని ప్రారంభించారు. రామకృష్ణాపూర్, ఆర్.ఆర్ నగర్ ప్రాంతాల్లో రూ. 65 లక్షలతో శ్మశాన వాటికల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ?క్రీడలతోనే మానసిక ఉల్లాసం



?రామకృష్ణాపూర్ ఠాగూర్ స్టేడియంలో కాకా వెంకటస్వామి మెమోరియల్ ౨-20 క్రికెట్ టోర్నమెంట్‌ను మంత్రి ప్రారంభించారు. గ్రామీణ క్రీడాకారుల ప్రతిభను వెలికితీసేందుకే ఈ పోటీలని, ఫైనల్ మ్యాచ్ జనవరి 17న హైదరాబాద్‌లోని జింఖానా మైదానంలో జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ.. ఆటల వల్ల శారీరక దారుఢ్యం పెరిగి, దీర్ఘకాలిక వ్యాధుల నుండి రక్షణ లభిస్తుందని పేర్కొన్నారు.?ఈ కార్యక్రమంలో డీసీపీ ఏ. భాస్కర్, మందమర్రి తహసిల్దార్ సతీష్, మున్సిపల్ కమిషనర్లు రాజలింగు, రాజు, ఆర్టీసీ డీఎంలు మరియు ఇతర ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

### హుజూరాబాద్, జమ్మికుంట పట్టణాల ప్రజలు

# మున్సిపాలిటీలను బీజేపీకి అప్పగించండి





- అభివృద్ధి అంటే ఏమిటో చూపిస్తాం
- కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్
- జమ్మికుంట కాలేజీ స్టేడియానికి రూ.6.5 కోట్లు నిధుల మంజూరయ్యాయి
- అతి త్వరలోనే టెండర్ ప్రాసెస్ పూర్తి చేసి పనులు ప్రారంభిస్తాం

కరీంనగర్/జమ్మికుంట/జనవరి 07/అక్షరం న్యూస్:

హుజూరాబాద్, జమ్మికుంట మున్సిపాలిటీలను బీజేపీకి అప్పగిస్తే... అభివృద్ధి అంటే ఏమిటో చూపిస్తానని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రజలకు విజ?ప్తి చేశారు. రాష్ట్రంలో, ఆయా మున్సిపాలిటీలల్లో బీజేపీ అధికారంలో లేకపోయినప్పటికీ.. కేంద్రం నుండి ప్రత్యేకంగా నిధులు తీసుకొచ్చి అనేక అభివృద్ధి పనులు చేస్తున్నామని చెప్పారు. అతి త్వరలోనే జమ్మికుంట రైల్వే స్టేషన్ ను అమృత్ పథకంలో చేర్చి కరీంనగర్ తరహాలో ఆధునీకరించబోతున్నామని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం జమ్మికుంట డిగ్రీ అండ్ పీజీ కాలేజీ స్థలంలో సింథటిక్ స్టేడియం నిర్మాణానికి రూ. 6. 5 కోట్ల నిధులు మంజూరు చేసిన నేపథ్యంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ స్థానిక ఆర్డీవో, తహిసిల్దార్ తో కలిసి కాలేజీ స్థలాన్ని పరిశీలించారు. సింథటిక్ స్టేడియం నిర్మాణానికి సంబంధించి తీసుకోవాల్సిన చర్యలపై కళాశాల ప్రిన్సిపల్, సిబ్బందితో సమావేశమయ్యారు. వారి సూచనలను తీసుకున్నారు. కాలేజీలోని కొంత స్థలం కబ్జాకు గురైందని, ఆ స్థలాన్ని తిరిగి కాలేజీకి అప్పగించాలని కోరారు. అనంతరం కేంద్ర మంత్రి బండి సంజయ్ బీజేపీ జిల్లా అధ్యక్షులు గంగాడి క్రిష్ణారెడ్డి, స్థానిక నేతలు ఆకుల రాజేందర్, రఘు తదితరులతో కలిసి మీడియాతో మాట్లాడుతూ జమ్మికుంటలో స్టేడియం నిర్మించాలని గతంలో అనేక ప్రతిపాదనలు వచ్చాయి. వీటిని కేంద్ర మంత్రి మన్సుక్ మాండవీయను కలిసి ఆ ప్రతిపాదనలు అందజేశారు. రూ. 6. 50 కోట్లు మంజూరు చేశారు. అవసరమైతే మరిన్ని నిధులు తెచ్చి స్టేడియం నిర్మిస్తాం. మోదీ ప్రభుత్వం ఈ నిధులు మంజూరు చేసింది. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల మాదిరిగా మోదీ ప్రభుత్వం కాగితాలకే పరిమితం కాదు. వెంటనే టెండర్ ప్రాసెస్ స్టార్ట్ చేసి పనులు ప్రారంభిస్తాం. అట్లాగే కాలేజీకి సంబంధించి కొంత స్థలాన్ని కబ్జా చేశారని ఫిర్యాదులు వచ్చాయి. కబ్జాలకు నేను పూర్తి వ్యతిరేకం. ప్రభుత్వ, ప్రైవేట్ వ్యక్తుల స్థలాల జోలికి వస్తే ఉక్కుపాదం మోపుతాం. గతంలో కరీంనగర్ లో ఇలాగే కొందరు చేస్తే పోలీసులు ఏ విధంగా వ్యవహరించారో మీకు తెలుసు. జమ్మికుంటలోనూ కబ్జాలపై చర్యలు తప్పువు. ప్రభుత్వ కాలేజీ స్థలాన్ని కాపాడతా. హుజూరాబాద్, జమ్మికుంట మున్సిపాలిటీల్లో ఛైర్మన్ బీజేపీ కాదు. రాష్ట్రంలో అధికారంలో లేము. అయినా కేంద్ర మంత్రిగా జమ్మికుంటతోపాటు హుజూరాబాద్ నియోజకవర్గ అభివృద్ధికి పూర్తిస్థాయిలో క్రుషి చేస్తున్నా. ఇటీవల జమ్మికుంటతోపాటు హుజూరాబాద్ ప్రభుత్వ ఆసుపత్రులకు రూ. 3 కోట్ల విలువైన మెడికల్ ఎక్విప్ మెంట్స్ ను అందజేసినం. వీటితోపాటు నియోజకవర్గంలో అనేక కుల సంఘాలకు, గుడి కోసం, బడి కోసం నిధులిచ్చాం. ఈజీఎస్ పేరుతో అనేక అభివృద్ధి పనులు చేపట్టినం. జమ్మికుంట పేరుకే మున్సిపాలిటీ.. కానీ అభివృద్ధి లేదు. వర్షాలొస్తే మునిగిపోయే కాలనీలు చాలా ఉన్నాయి. అభివృద్ధికి సహకరించే వారు లేరు. ప్రతిపాదనలు పంపే వారు కూడా లేని పరిస్థితి. అందుకే కోరుతున్నా.. జమ్మికుంట మున్సిపాలిటీని బీజేపీకి అప్పగించండి. అభివృద్ధి అంటే ఏమిటో చూపిస్తా. మీవల్లే నేను ఎంపీగా గెలిచినం. మోదీ నన్ను కేంద్ర మంత్రిని చేశారు. ఈ పదవి ద్వారా కరీంనగర్ పార్లమెంట్ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నా. కరీంనగర్ తరహాలో జమ్మికుంట రైల్వే స్టేషన్ ను అమ్రుత్ పథకంలో చేర్చి ఎయిర్ పోర్టు తరహాలో తీర్చిదిద్దుతా.జమ్మికుంట మున్సిపాలిటీని బీజేపీకి అప్పగిస్తే... నాయిని చెరువును పర్యాటక ప్రాంతంగా మారుస్తా. బోటింగ్, పార్క్ సౌకర్యం కల్పించడంతోపాటు అహ్లాదకరంగా తీర్చిదిద్దుతా. ప్రజలు ఒక్కసారి ఆలోచించాలి. ఎవరికి మున్సిపాలిటీని అప్పగిస్తే అభివృద్ధి చేస్తారో... కేంద్రం నుండి నిధులు ఎవరు తీసుకొస్తారో... ఆలోచించాలి. రాష్ట్ర ప్రభుత్వం వద్ద నయాపైసా లేదు. ఇప్పటి వరకు పైసా ఇయ్యలేదు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు ఓట్లేసి గెలిపిస్తే ఒరిగేదేమీ ఉండదు. కిరాయిదారుల కుటుంబాల్లో ఎవరైనా చనిపోతే.. యజమానులు వాళ్లను ఇంట్లోకి రానివ్వడం లేదు. దీంతో వాళ్లు చాలా ఇబ్బంది పడుతున్నారు. ఈ అంశంపై జిల్లా కలెక్టర్, ఆర్డీవోతో మాట్లాడతా. వాళ్లు స్థలం ఇస్తే ఎంపీ నిధులతో భవన సముదాయాన్ని నిర్మించి బాధిత కుటుంబాలను ఆదుకుంటాం అని కేంద్ర మత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ ఆర్డిఓ , జమ్మికుంట తహసిల్దార్, కళాశాల ప్రిన్సిపల్ విద్యార్థులు, విద్యార్థి సంఘ నాయకులు పాల్గొన్నారు.

# పదో తరగతిలో వంద శాతం ఉత్తీర్ణతే లక్ష్యం

- **'శత శాతం సాధన 2.0' పై సమీక్షలో జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి అదనపు కలెక్టర్ దీపక్ తివారి.**



కుమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా / ఆసిఫాబాద్ /జనవరి 7/అక్షరం న్యూస్ - :

పదో తరగతి వార్షిక పరీక్షలలో జిల్లాలో వంద శాతం ఉత్తీర్ణత సాధించడమే లక్ష్యంగా విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), ఇన్చార్జి విద్యాధికారి దీపక్ తివారి ఆదేశించారు. బుధవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో 'శత శాతం సాధన 2.0' కార్యక్రమంపై మండల విద్యాశాఖ అధికారులు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులతో ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత విద్యా సంవత్సరంలో పదో తరగతి ఫలితాల్లో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచేలా ప్రతీ పాఠశాల ఒక ప్రత్యేక ప్రణాళికను సిద్ధం చేసుకోవాలని సూచించారు.

?విద్యార్థుల హాజరుపై ప్రత్యేక నిఘా ఉంచాలని, ప్రతీ రోజు వంద శాతం హాజరు ఉండేలా ప్రధానోపాధ్యాయులు స్వయంగా పర్యవేక్షించాలని ఆయన తెలిపారు. ఒకవేళ ఎవరైనా విద్యార్థులు పాఠశాలకు రాకపోతే, వారి తల్లిదండ్రులతో మాట్లాడి క్రమం తప్పకుండా బడికి వచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. పరీక్షలకు కేవలం మూడు నెలల సమయం మాత్రమే ఉందని, ఇది చాలా కీలకమైన సమయమని ఆయన గుర్తు చేశారు. చదువులో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారి కోసం ప్రత్యేక తరగతులు నిర్వహించాలని, ముఖ్యంగా ఇంగ్లీష్, సైన్స్, మ్యాథ్స్ వంటి సబ్జెక్టులపై అధిక ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు.

?విద్యార్థులు ఇంటి వద్ద ఉన్నప్పుడు మొబైల్ ఫోన్లకు దూరంగా ఉండేలా పేరెంట్స్ కమిటీ సమావేశాల్లో తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని సూచించారు. అలాగే ఎస్.ఏ-1 పరీక్షల ఫలితాలను బేరీజు వేసుకొని, సబ్జెక్టు నిష్ణాతులైన ఉపాధ్యాయులచే విద్యాబోధన చేయించాలని కోరారు. ముఖ్యంగా తరగతి గదులలో బోధన సమయంలో ఉపాధ్యాయులు మొబైల్ ఫోన్లు వాడకూడదని స్పష్టం చేశారు. ఉపాధ్యాయులందరూ సమన్వయంతో పనిచేసి జిల్లాను ఉత్తమ ఫలితాల దిశగా నడిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ ప్రణాళికా సమన్వయకర్త శ్రీనివాస్, కస్తూరిబా గాంధీ విద్యాలయాల ప్రత్యేక అధికారులు, ఆదర్శ పాఠశాలల ప్రిన్సిపాల్లు తదితరులు పాల్గొన్నారు.



## "బండి కుటుంబానికి సానుభూతి తెలిపిన మంత్రి వివేక్ వెంకటస్వామి




మంచిర్యాల జిల్లా / బెల్లంపల్లి/ జనవరి7/అక్షరం న్యూస్ -

ఇటీవల మాతృ వియోగానికి గురైన అఖిల భారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షుడు బండి సదానందం యాదవ్, టీపీసీసీ ఓబీసీ సెల్ వైస్ ఛైర్మన్ బండి ప్రభాకర్ యాదవ్ కుటుంబ సభ్యులను రాష్ట్ర మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి బుధవారం పరామర్శించారు.బెల్లంపల్లిలోని గాంధీనగర్‌లో ఉన్న బండి ప్రభాకర్ నివాసానికి చేరుకున్న మంత్రి, వారి తల్లి దివంగత బండి లింగమ్మ చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం సోదరులు రాజకొమురు, తిరుపతి మరియు ఇతర కుటుంబ సభ్యులతో మాట్లాడి తన ప్రగాఢ సంతాపాన్ని, సానుభూతిని వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. "లింగమ్మ గారు 90 ఏళ్ల వయసులోనూ ఎంతో చురుకుగా ఉంటూ, తన కుటుంబాన్ని క్రమశిక్షణతో తీర్చిదిద్దారు. కాలనీలో అందరితోనూ మంచి పేరు తెచ్చుకున్న ఆమె జీవితం ఆదర్శప్రాయం" అని కొనియాడారు. ఆమె మరణం కుటుంబానికే కాకుండా కాలనీకి కూడా తీరని లోటని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి వెంట పలువురు కాంగ్రెస్ నాయకులు, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఆర్టిఐ నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించిన హుజురాబాద్ పట్టణ సిఐ కరుణాకర్, జమ్మికుంట పట్టణ సిఐ రామకృష్ణ



కరీంనగర్ /హుజురాబాద్ / జనవరి 07/అక్షరం న్యూస్ :

హుజురాబాద్ పట్టణ పరిధిలోని పోలీస్ స్టేషన్ నందు సిఐ కరుణాకర్ చేతుల మీదుగా ఆర్టిఐ క్యాలెండర్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆర్టిఐ తెలంగాణ జాయింట్ సెక్రటరీ దొడ్డే రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ సామాన్యులకు ఆర్టిఐ సమాచార హక్కు చట్టం కార్యకర్తలు ప్రజల పట్ల నిష్పక్షపాతంగా పని చేస్తారని, ఆర్టిఐ కార్యకర్తలు ప్రజలతో ఒక సామాన్యులుగా వ్యవహరిస్తూ ప్రజల సమస్యల కోసం కృషి చేస్తారని అన్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ఉభయ తెలుగు రాష్ట్రాల నందు ప్రజలకు ఆర్టిఐ వారు అందుబాటులో ఉంటారని సమాచార హక్కు చట్టం ఎటువంటి సమస్యకైనా పరిష్కారం దిశగా కృషి చేస్తుందని వారన్నారు. క్యాలెండర్ ఆవిష్కరణ అంతరం హుజరాబాద్ పట్టణ సిఐ మాట్లాడుతూ ఆర్టిఐ క్యాలెండర్ ను ఆవిష్కరించడం చాలా ఆనందంగా ఉందని అన్నారు, ఆర్ టి ఐ ప్రజల యొక్క సమస్యలను వెలుగులోకి తెస్తూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా నిలుస్తుందన్నారు. భవిష్యత్తులోనూ ఈ ఓరవడి కొనసాగించాలని ఆకాంక్షంచారు. అనంతరం జమ్మికుంట పట్టణ పరిధిలోని స్థానిక పోలీస్ స్టేషన్ నందు జమ్మికుంట పట్టణ సిఐ రామకృష్ణ, ఎస్సై నాగరాజు ఆర్టిఐ క్యాలెండర్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆర్టిఐ సభ్యులందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ టి ఐ తెలంగాణ స్టేట్ జాయింట్ సెక్రెటరీ దొడ్డే రాజేంద్రప్రసాద్, హుజురాబాద్ సిఐ కరుణాకర్, ఆర్.టి.ఐ జిల్లా అధ్యక్షులు దొడ్డే శ్రీకాంత్, జమ్మికుంట పట్టణ సిఐ రామకృష్ణ ,ఎస్సై నాగరాజు, రాధాకృష్ణ, రాజేశ్వరరావు, సలీం తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ ఫైనాన్స్ చేస్తున్న వ్యక్తులను అదుపులోకి తీసుకున్న టాస్కోఫోర్స్ పోలీసులు..

ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జనవరి 7 (అక్షరం న్యూస్)

అధిక వడ్డీలతో అక్రమ ఫైనాన్స్ చేస్తున్న వ్యక్తులను అదుపులో తీసుకొని ఖమ్మం ఖానాపురం హవేలీ పోలీసులు అప్పగించినట్లు టాస్క్ ఫోర్స్ ఏసీపీ సత్యనారాయణ తెలిపారు.చట్టవేరుద్దంగా అధిక వడ్డీతో గిరిగిరి ఫైనాన్స్ చేస్తున్నారని దానవాయిగూడెంకు చెందిన బాధితులు ఇచ్చిన సమాచారం మేరకు సారధి నగర్ కు చెందిన శివ కుమార్, బానోత్ దీపా కుమారి అనే వ్యక్తులను అదుపులో తీసుకొని అక్రమ ఫైనాన్స్‌కు సంబంధించిన ప్రంసరీ నోట్లు, ఇతర వస్తువులను స్వాధీనం చేసుకున్నామని, స్వాధీనం చేసుకున్న సొత్తుతో పాటు పరారీ వున్న వ్యక్తి పై అవసరమైన చర్యల కోసం ఖానాపురం హవేలీ పోలీస్ స్టేషన్ కు అప్పగించినట్లు తెలిపారు.

## తెలంగాణ ఉద్యమకారుల సంక్షమానికి ప్రభుత్వం కృషి చేయాలి

- **రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాస్**



ఓదెల/ పెద్దపల్లి జనవరి 07(అక్షరం న్యూస్)

తెలంగాణ ఉద్యమకారుల సంక్షమానికి ప్రభుత్వం కృషి చేయాలని ఉద్యమకారులను విస్మరిస్తే ప్రభుత్వానికే నష్టమని వెంటనే ఉద్యమకారులకు న్యాయం జరిగేలా చూడాలని తెలంగాణ ఉద్యమకారుల పోరం రాష్ట్ర అధ్యక్షులు సీమ శ్రీనివాస్ అన్నారు ఈ సందర్భంగా ఓదెల మండలంలో పర్యటించారు ఈ సందర్భంగా కొమిర గ్రామంలో ఉద్యమకారుల జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్ ఘనంగా స్వాగతం పలికి సన్మానించారు ఈ సందర్భంగా సీమ శ్రీనివాస్ మాట్లాడుతూ ఆనాడు తెలంగాణ ఉద్యమకారులు ప్రాణాలకు తెగించి నెలల కొద్ది ఉద్యమం చేసి తన సర్వస్వం కోల్పోయారని ఉద్యమకారులను గుర్తించి తెలంగాణ ఉద్యమకారుల సంక్షమానికి ప్రభుత్వం కృషి చేయాలని డిమాండ్ చేశారుఉద్యమకారుల సంక్షమానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మీద తమకు పూర్తి విశ్వాసం ఉందని తెలంగాణ కాంగ్రెస్ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ , పొన్నం ప్రభాకర్ తెలంగాణ ఉద్యమకారుల కోసం పాటుపడుతున్నందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారుఈ కార్యక్రమంలో బీసీ సంక్షమ సంఘం జిల్లా అధ్యక్షుడు కందుల సదాశివ పటేల్ , సురేందర్ రెడ్డి ,పల్కల కర్ణాకర్ రెడ్డి,అల్లువెళ్ళి రవీందర్ రెడ్డి, తిరుపతి రెడ్డి,అనుకురి పురుషోత్తమ రెడ్డి,పల్కల సాగర్ రెడ్డి,నర్సింహారెడ్డి,కొమాల్ రెడ్డి,ఉప్పుల సదయ్య, నల్లగోని వీరయ్య,కొత్తిరెడ్డి మల్లారెడ్డి,దండం క్రిష్ణారెడ్డి,తొట్ల రాములు,మాట్ల రాజయ్య, జగన్ , తదితరులు పాల్గొన్నారు.

## పురుగుల మందు తాగి యువకుడి మృతి

కరీంనగర్/ఇల్లందకుంట/జనవరి 07/అక్షరం న్యూస్:

ఇల్లందకుంట మండల పరిధిలోని లక్ష్మజిపల్లి గ్రామానికి చెందిన వేమరాజు (36) అనే యువకుడు పురుగుల మందు తాగి మృతి చెందాడు. ఎస్సై ఎం క్రాంతి కుమార్ తెలిపిన వివరాలు ప్రకారం వేమ రాజు అనే యువకుడు భార్య కాపురానికి రావడం లేదని మనస్థాపానికి గురై మద్యానికి బానిసై శనివారం రోజున గడ్డి మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గమనించిన కుటుంబ సభ్యులు వరంగల్ లోని ఎంజీఎం ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తుండగా బుధవారం తెల్లవారుజామున మృతి చెందినట్లు మృతుడి తల్లి వేమ విమల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## ఏబీవీపీ రాష్ట్ర కో కన్వీనర్ గా గోస్కుల అజయ్ ఎన్నిక



కరీంనగర్/హుజురాబాద్/జనవరి 07/అక్షరం న్యూస్:

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) రాష్ట్ర 44వ మహాసభలు శంషాబాద్ లో నిర్వహించారు. యొక్క రాష్ట్ర మహాసభల్లో రాష్ట్ర నూతన అధ్యక్షులుగా రామకృష్ణను ఎన్నుకున్నారు. ఈ మహాసభల్లో హుజురాబాద్ నియోజకవర్గనికి చెందిన గోస్కుల అజయ్ రాష్ట్ర కో కన్వీనర్ గా , రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా పెరుగు అభిలాష్ లను రాష్ట్ర కమిటీ లోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర కమిటీ మాపై నమ్మకంతో రాష్ట్ర కమిటీ లోకి తీసుకున్నందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల పైన, విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తామని అన్నారు.

## ఇందిరమ్మ చీరలు పంపిణీ



ఓదెల/ పెద్దపల్లి జనవరి 07(అక్షరం న్యూస్)

ఓదెల మండలంలోని పెద్ద కొమిర గ్రామపంచాయతీ కార్యాలయంలో ఇందిరమ్మ చీరల పంపిణీ మహిళా సంఘాలతో కలిసి పంపిణీ చేసిన సర్పంచ్ గోలి లింగారెడ్డి ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రతి ఒక్క మహిళకు ఇందిరమ్మ చీరలు అందే విధంగా చూస్తామని ఎన్నికల ముందే ఇందిరమ్మ చీరలు ఇచ్చే కార్యక్రమం చేయడం జరిగిందని ఎన్నికల కోడ్ రావడంతో చీరలు ఇవ్వడం నిలిపివేయడం జరిగిందని అందుకని మళ్లీ ప్రతి ఒక్క మహిళకు ఇందిరమ్మ అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎవరు రానివారు అధైర్య పడవద్దని తప్పకుండా అందరికీ అందిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో సరోజినీ నాయుడు గ్రామైక్య సంఘం అధ్యక్షులు జక్కుల స్వప్న దెబ్బట లత పని మాధవి తో పాటు సి ఎ పద్మలత ఉప సర్పంచ్ మూల సంపత్ రెడ్డి పంచాయతీ కార్యదర్శి రామగిరి శ్రీకాంత్ వార్డు సభ్యులు మరియు మహిళలు పాల్గొన్నారు

## 17 నుండి బెజ్జూర్ టు చెప్రాల 'మహా పాదయాత్ర'



కుమురం భీమ్ ఆ సి ఫా బా ద్ /?బెజ్జూర్ /జనవరి 7 /అక్షరం న్యూస్-

కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా బెజ్జూర్ మండల కేంద్రం నుండి మహారాష్ట్ర లోని చెప్రాల వరకు నిర్వహించే మహా పాదయాత్ర ఈ నెల 17 (శనివారం), 18 (ఆదివారం) తేదీలలో జరగనున్నట్లు యాత్ర కమిటీ సభ్యులు ఒక ప్రకటనలో తెలిపారు. ఆధ్యాత్మిక చింతనతో ఏటా నిర్వహించే ఈ యాత్రకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నట్లు వారు పేర్కొన్నారు.కమిటీ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. జనవరి 17 శనివారం ఉదయం భక్తులు బెజ్జూర్ నుండి పాదయాత్రగా బయలుదేరి సాయంత్రం కల్లా మహారాష్ట్రలోని చెప్రాలకు చేరుకుంటారు. అనంతరం 18వ తేదీ ఆదివారం తెల్లవారుజామున గంగ నీటితో అభిషేకం, మహా పాదపూజ కార్యక్రమాలు నిర్వహిస్తారు. అనంతరం పల్లకి శోభాయాత్ర, ప్రత్యేక పూజలు, హారతి కార్యక్రమాలు కన్నుల పండువగా జరగనున్నాయి.పూజా కార్యక్రమాల అనంతరం యాత్రకు విచ్చేసిన భక్తులందరికీ కమిటీ ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ (అన్నదానం) ఏర్పాటు చేస్తున్నారు. ఈ మహా పాదయాత్రలో బెజ్జూర్ మండలంతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని, ఈ ఆధ్యాత్మిక కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కమిటీ సభ్యులు కోరారు.